# మల్లెలు * మిథునరాశి

వై.వి.రామారావు





ఆ మల్లియముఖం క్షణం వివర్ణమై, ఉత్తరక్షణంలో రాగరంజిత మైంది. అంత చలాకీ చకోరి కన్నులూ సిగ్గుతో వాలి పోయాయి. విడిన పొట్లంలోనుండి మల్లెలు పక్కున నవ్వాయి.

ప్రమాద సంఘం:—

స్టేషను ... పెట్టేసరికి జనలా కదిలిపోతోంది ఐదు రూపాయల నోటు కౌంటరులో పడవేసి 'సామర్లకోట' అని అరిచేను. 'మిష్టర్ నెమ్మది !' కింకరునిలా గర్జించేడు రనూ కూడా చూసుకోకుండా జగన్నాచారి ఆదిగణం 'తన వెంటన్ సిరి లచ్చి వెంట' నన్నట్లు పరుగున వచ్చి ప్లాట్‌ఫారంలోనే 'టాటా' చెప్పగా కాలేజి హండ్రడ్ మీటర్స్ డాష్‌ను తలదన్ని రైలు ప్లాట్‌ఫారం దాటబోయే సమయానికి కంపార్ట్‌మెంటులో పడ్డాను. 'డాష్' అదిరిపోయింది. జరిగిపోయిందొక ఘోర ప్రమాదం. నాగసాకిలో ఆటంబాంబు ఉంటుంది నాకు వాతావరణం అర్థం చేసుకునే స్థితి వచ్చేసరికి. అప్పటికే కంపార్ట్‌మెంట్‌వాసుల ఆశీర్వచనాలు చండదిగ్వేదండతుండనిభాఖండాలుగా కురిసిపోతున్నాయి ....

"ఊళ్లోన్ని రాచకార్యాలు పక్కబెట్టడానికి పైమెక్కడిదండీ కుర్రవాళ్లకు రైలు పైముకు కూడా చేరుకోవడం కష్టమైపోతోంది' వచించా

'కాలేజికి వెళ్లడంలో ఇందులో సగం చలాకీ చూపించినా ఈపాటికి ఇన్నిసార్లు ఫైల్లక్కి దిగే ఖర్మ తప్పిఉండేది' కుమారుని సాధకబాధకాలను సంస్మరించుకుంటూ వల్లించే డొక్క మోతుబరి.

'వాళ్ల హీరోయిజమ్ అంతా చూపించడానికి క్లాసులు, సినిమాహాల్సు, ట్రైన్సే, అనుకుంటూ రండీ ఈ స్టూడెంట్స్' కాలేజాశ్రమంనుండి (భరించలేక) సన్యసించిన నూతన క్లర్కేశ్వరుడు ప్రవచించేడు.

'ఈ కాలపు కుర్రకారే అంత. ఆడపురుగు కనబడితే చాలు, చచ్చీ చెడైనా దాని చెమట తగులుచ్చుకుంటారు'. రోషకషాయిత నేత్రాలతో వొక్కి వక్కాణించింది విస్తరంటల బస్సామీద కూర్చుని వింజామరం ధరించిన పూర్వసువాసిని.

'శాంతం పాపం .... హతోస్మి' చెవులు మూసుకున్నాను. ఐనా దీవనలు గగారిన్ అంతరిక్షంలో నుండి పలికిన పలుకుల్లాగ గుర్‌గుర్ మంటున్నాయి.

అసలు సంగతి : ట్రైనోత్సాహినై లంఘించిన సమయాన సోలి, తూలి, తొట్రుపడి ఒక తోయజాక్షిపై తటిల్లున పడ్డాను. చేతనున్న సూట్ కేస్ చక్రాయుధాన్ని పోలి ఒక ప్రయాణికునికి ప్రఘాతం ప్రసాదించింది. రెండవచేత నున్న మల్లెపూల పొట్లం ఆ పీడనానికి తట్టుకోలేక విడి 'అమ్మడి' మీద పుష్పవర్షం కురిపించింది........

—కిమన్నాస్తి—చచ్చినట్లు వింటున్నాను. తప్పంతా నాదే

'క్షమించండి తొందరలో పడిపోయేను' ఇవి ఆ పావు గంటలో నేను ఆడిన మాటలు.

వచ్చింది. తెలివి వచ్చింది. గిల్లి చూసుకున్నాను. నిస్సందేహంగా ఇంద్రియజ్ఞానం పూర్తిగా వచ్చింది.

'అవును గాని ఏమయ్యా బొత్తిగా ఒళ్లూ గిళ్లూ తెలియకుండా, కన్నూ మిన్నూ కానకుండా ఉంటేంత ఏమొచ్చింది నీకు. అమాంతంగా అమ్మడిని అలా రిమ్మతిరిగిపోయేలాగు ఢీ కొట్టేవు కదా! ఏం పెద్దమనిషితరహా చెప్పు. ఇంత చేటు బుద్ధులు ఎందు కబ్బాయి నీకు ? నీకు అక్కా చెల్లెళ్ళు లేరూ ?' వితండరూపాన్ని దాల్చు తోంది వితంతువు ధోరణి.

భరించలేక పోయేను. సహనం నశించింది. ప్రతిఘటించాలనుకున్నాను.

## యుద్ధకాండ:-

కాలరు సర్దుకుని చొక్కా చేతులను పైకి మడిచి స్వయంగా వీపు చరుచుకుని కదన రంగాన దిగేను.

'అందరూ ఉన్నారు గాని పెళ్లాం ఒక్కర్తి మాత్రం లోపించిందండి' ప్రథమాస్త్రాన్ని ప్రయోగించేను. 'హారా!' ముక్కుమీద వేలు వేసేసుకుంది ముసలమ్మగారు. మళ్లీ సంకల్ప అసంకల్ప ప్రతీకారచర్యల నన్నిటిని కూడ గట్టుకుని విజృంభించింది.

'అవునవును. ఇంత తెలివిమీరిపోబట్టే కరువు మండిపోతోంది. డబ్బిచ్చినా కూర్చోడానికి జాగా దొరకకుండా పోయింది. అదంతా కుర్రవాళ్ల అతి తెలివితేటల ఫలితమే నన్నట్లు.

# మల్లెలు - మిధునరాశి

'ఏమిటయ్యా చేసిన తప్పు ఒప్పుకోక తిరిగి సమాధానం చెబుతున్నావు ?' కౌటిల్యుడుగారు కలుగజేసుకున్నారు.

బొత్తిగా నన్ను అంత కుర్రవెధవకింద జమ కట్టడంతో ఒళ్లు మండిపోయింది. వీళ్లందరికి నేను కాలేజి లెక్చరరు నని తెలియచెప్పడమెలాగు ? అసలు చెప్తే మాత్రం నమ్ముతారా ? అసలు చెప్పవలసినంత అగత్య మేముంది ? స్వాభిమానం పొడుచుకు వచ్చింది.

'జవాబు చెప్పు' కౌటిల్యుని కళ్ళు గద్దిస్తున్నాయి. అస్త్రాన్ని సంధించేను.

'ఒప్పుకోకపోతే శేషైనవని చేశావని మీసాలు దువ్వుతున్నా నటండి. నేను జవాబు చెప్పకపోతే ఆవిడ సంభాషణకి ఫుల్‌స్టాప్ ఉంటుందా ?'

'ఏందయ్యోయ్. ఒచ్చినయిగుండా అని బొత్తేరు ముక్క లొగ్గేత్తున్నావ్. ఫుల్‌ఆట టాపు అట' మాటలు తిన్నగా రానియ్. నేకపోతే టాపు లెగిసి పోగల్దు'. మోతుబరి గదాయుధప్రయోగ సంసిద్ధుడైనాడు.

'ఫుల్లుటాపు అంటే ఈయనను అర్థం అడగండి. అదేం బూతుమాట కాదు' కౌటిల్యుని చూపుతూ అన్నాను. మోతుబరి ముఖం ప్రశ్నార్థకంలాగు తయారైంది.

'మిస్టర్ ఏది ఎలాగున్నా మీరు ఏజికి రెస్‌పెక్ట్ ఇవ్వాలి' క్లర్కేశ్వరుడు పాశుపతాన్ని ప్రయోగించినట్లు నలుగురివేపూ సాతిశయంగా చూసేడు. శేషుగ్గా ఉందన్నట్లు కౌటిల్యులవారు తల ఊపేరు.

'అవునండీ కనీసం పెద్దలనైనా గౌరవించక పోతే మన చదువు లెందుకు చెప్పండి' వినయ వినమితగాత్రుడై పలికేడు సదరు క్లర్కుపుంగవుడు.

'లక్షలకు విలువైన మాట చెప్పేవు నాయనా. ఎంత కాకపోయినా పెద్దరికాన్నయినా నిలబెట్ట వద్దూ. మా అబ్బాయి ఉన్నాడు తాలూకాఫీసులో హెడ్డుగుమాస్తా — వా డిదే గోల 'అమ్మా మొన్న మొన్న చేరిన గుంటవెధవ గుమాస్తాలు కూడా నన్ను లెక్కచెయ్యరే' అని. వెధవలకేం రోగం చెప్పు పూ." సు. ని ప్రశ్నించింది.

క్లర్కేశ్వరుడు సిరుకారిపోయేడు. తన సగోత్రీకుల్ని ఆవిడ చెండాడుతుండగా వినలేక లేవటరికి దారి తీసేడు.

''చూడండి ఇటువంటివాళ్లే బోడిగుళ్లకీ, బొటనవేళ్లకీ ముడులు వేసి రాజ్యాలను ముంచేస్తారు, తన శాస్త్ర ప్రాముఖ్యత ఎక్కడ తగ్గిపోతుందో అన్నట్లు 'రాజ్యాలను' మాటల్లో దొర్లించేసేరు కౌటిల్యులవారు.

'నిజం బాబూ మన చిన్నతనాల్లో ఈ కరువు లెరుగుదుమా, కాటకా లెరుగుదుమా, ఈ వినాశవు చదువు లెరుగుదుమా. ఈ గవర్నమెంటువా డొచ్చాడు. పెద్దా, పిన్నా అంతరం లేకుండా పీకలు ముడిపెట్టుకు ఛస్తున్నారు.' బావుందన్నట్లు కౌటిల్యులవారి ఏరియల్ (పిలక) కంపించింది.

'ఇదంతా ముసలి వాయకులవల్ల వచ్చినదే నండి. ఆ ముసలివాళ్లే తప్పుకుంటే అంతా చక్కగా ఉంటుంది' చిన్న తూటా పేలిగించేను.

కౌటిల్యులవారు క్రోధానలంతో భ్రుగ్గిపోయేరు. వణకిపోతూ 'గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందట' అన్నారు.

'బాలురతో భాషించకు అని ఊరికేనే చెప్పేరుటండి' కర్ణోపరిశ్వేతకవచాన్ని సవరించుకుని వింజామరాన్ని తీసుకుని అస్త్రసన్యాసం చేసినట్లు పక్కకు తిరిగిపోయింది పూ. సు. ని.

'సింహాచలం వచ్చేసింది గాని, లేకుంటే ఆ బొత్తేరు ముక్కల సంగతేటో తేల్చేద్దును' పొన్నుకర్ర నాడిస్తూ మీసాలు దువ్వుకుంటూ లేచేడు మోతుబరి. బలం తగ్గిపోయినట్లు గ్రహించి కౌటిల్యులవారు కూడా తప్పుకున్నారు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

## పూర్వగాధ:-

విశాఖపట్నపు వీధివీధినీ పలకరించి ఆ వీధిలో ఉన్న ప్రతి అశనవాటిక (భోజన హోటలన్న వారి నాలుక వెయ్యి జన్మలకూ విశాఖపట్నమందే పుట్టుగాక) నూ దర్శించి ఆయురారోగ్య ఐశ్వర్యాలను కోల్పోయి అన్నమో అని అలమటించి పరీక్షానంతరం నిజగృహం చేరుకున్న రోజులవి. అప్పుడూ ఇదే జనతా ఇదే జనం ఇదే తగువులాట. ఐతేనేం. అప్పుడు వోపిక అన్నది ఏడు స్పేగా ఈ అస్థిపంజరంలో. 'ప్రాణంబుల్ ఠావుల్ దప్పె' నన్నట్లు పెట్టెలో ఒకమూల పడి ఏదోవిధంగా శాల్తీని ఇంటికి చేరవేసేను. ప్రయాణం జరుగుతున్నంతసేపూ వచ్చిన నాటి ఊహలకూ నేటి ఊహలకు కొలంబస్ ఇండియాకు బయలుదేరిన మార్గమంత దూరముంది.

'ఇల్లు చేరగానే బామ్మ చేతి కొత్త ఆవకాయ కడుపారా తినెయ్యాలి. పచ్చిపులుసు వరమాన్నంలా జుర్రివేయాలి. బీరకాయ పచ్చడి చచ్ .... ' ఇవి, నాటి ఈ అన్నగతప్రాణి కోర్కెలు. అప్పుడప్పుడు వాటికకు వెళ్లాలన్న దీక్షతో బయలుదేరి ఆ డబ్బులే వెచ్చించి పిచ్చి అనుపత్రికి వెళ్లి వచ్చేసిన రోజు లున్నాయి. పది గంటల నుండి పన్నెండు గంటల వరకు వచ్చేపోయే అన్నాతురుల విషాదగాధలు వింటే విశాఖపట్నంలో వీధి వీధికీ పిచ్చాసుపత్రు లున్నాయని మీరు అంగీకరించి తీరతారు.

బండి దిగగానే 'అయ్యో నాయనా నీ చదువు చట్టుబండలు కానూ. వెధవ చదువుకోసం ప్రాణాలు తీసేసుకుంటార్రా ? శల్యమైపోయేవు గదరా. నీకు తిండిపెట్టనవాడి జిహ్వా పడిపోనూ' దండకం చదివింది బామ్మ. సగం చచ్చిన నా ఆత్మకు శాంతి లభించింది. అది మొదలు నా యావత్తు శరీరాన్ని బామ్మ పరం చేసేను. మామిడికాయకు కండ పట్టినట్లు దీటు తేరింది అస్మదీయ విగ్రహం.

అంతలోనే ఆనర్సు పట్టభద్రుడ నయ్యేనని విశ్వవిద్యాలయంవారు తెలిపేరు. విద్యకొరకు కోటి కూటి బాధలు పడిన మనసుకు శాంతి లభించింది.

'పీడ వదిలిందిలే ఆ విశాఖపట్నంతో' అక్కసు తీర్చుకుంది బామ్మ.

ఉద్యోగాన్వేషణ ప్రారంభమైంది. దినపత్రి

కను గాలించి పడవేసేను పది దరఖాస్తులను. పిలుపులు వస్తున్నాయి ఇంటర్వ్యూలకు. ఇంతలో చుట్టుపట్ల గ్రహసీమలో 'అడ్వర్టయిజ్' చేసేసింది బామ్మ—'మా మనవ డొకడు పెళ్లికి తయార్' అని. దరఖాస్తులను తన చిరునామాకు పంపుకొమ్మంది. అంతా జరిగిన తరువాత నాన్నగారితో చెప్పింది. 'ఈ సంవత్సరంలో వీడికి మూడు ముళ్లూ పడవలసిందే' నని.

'భగవదేచ్ఛ' అన్నారు నాన్నగారు.

'ఒరే మన ప్రయత్నం లేనిదే భగవదేచ్ఛ ఏమిట్రా ? నీ కేమీ తెలియదు.' దబాయించింది బామ్మ.

'సరేలేవే' అన్నారు నాన్నగారు.

'సరే కాదు, ఏమీ కాదు .... నేనా ఉంటానో, ఊడతానో తెలీదు. ఆ మూడుముళ్లూ పడిపోతే ముచ్చటగా మునిమనవణ్ణి ఎత్తుతాను. పరం కూడా దక్కుతుంది' అన్నీ ఆటోమాటిక్‌గా జరిగిపోతా యన్నంత ధీమాతో చెప్పింది బామ్మ.

'బామ్మోయ్ !' కెవ్వుమన్నాను.

'ఏమిట్రా కాకిగోలా, నువ్వూను' చంటి వెధవలా జమకట్టి కసిరింది బామ్మ.

'నన్నిలా బ్రతకనియ్' ప్రొటెస్ట్ వంటిది పెట్టేను.

'ఏం—రాళ్లెత్తమన్నానా, గుళ్లెత్తమన్నానా' ఉరిమింది బామ్మ.

'అవి ఎత్తమన్నా ఎత్తేస్తాను గాని, పెళ్లి మాత్రం చేసుకోను' ప్రతిఘటించేను.

'ఏడిసేవులే కుర్రనాగమ్మా ! ఆ దెబ్బతో నన్ను 'నాక్ అవుట్' చేసింది బామ్మ.

ఆపత్సమయంలో వచ్చిపడింది విజయనగరం కాలేజీవారి పిలుపు. రెక్కలు కట్టుకు వాలేను విజయనగరంలో. బామ్మ నాకు రక్షకురాలిగా విచ్చేసింది. వస్తూనే కళ్లజో డొకటి కొనిపించింది. ( మొదటి జీతం ! ) నాచేత.

'అయినవాళ్లందరూ కథాకార్యం కోసం రాయరుట్రా. సులోచనాల్లేకపోతే ఎలాగు' అని సమర్థించుకుంది.

నెమ్మదిగా ప్రారంభించింది 'ఫలాని వాళ్లు చూడడానికి రమ్మన్నారు బయలుదేరి వెళ్లు' అనే తతంగం. సెలవు దొరకదంటూ తోసుకు వచ్చేను. దసరా శలవల్లో లాభం లేదన్నాను. సంక్రాంతికి ఇప్పుడేమి టన్నాను. మార్చి వచ్చేసరికి దండయాత్ర ప్రారంభించింది. 'నే వెన్నాళ్లు చేస్తాను, అంటూ. అటు అమ్మ కూడా నాన్నగారిచేత వ్రాయించడం ప్రారంభించింది.

'లక్షణమైన సంబంధం. దగ్గరవాళ్లు. నువ్వు వెళ్లి రావలసిందేరా' అంది ఒక రోజున ఫలానా పెద్దాపురం వారి సంబంధం గురించి చెపుతూ.

'సరేలే బామ్మా' అన్నాను. 'మా బాబే' అర్థశేరు పిండి కలిపి అప్పాలు చేసి పెట్టేసింది.

'ఒరేయ్! సామర్లకోట తిన్నగా వెళ్లిపో. మామయ్య అన్నీ చూస్తాడులే' సలహా యిచ్చింది. తత్ఫలితం ఈ ప్రయాణం.

* * *

(56 వ పేజీ చూడండి)



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన సంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City



ఓంచేసేను దివ్యాస్త్రాన్ని.

ఆ మల్లియ ముఖం క్షణం వివర్ణమై ఉత్తర క్షణంలో రాగరంజితమైంది. అంత చలాకీ చకోరి కన్నులూ సిగ్గుతో వాలిపోయేయి. విడిన పొట్లంలో నుండి మల్లెలు పక్కున నవ్వేయి". .

'ఇదిగోనండి మీ ప్రాణం మరెక్కడా పడిపోకుండా జాగ్రత్త చేసుకోండి' రాగరంజిత హస్తాలతో నా దోసిడిలో పోసింది మల్లెలను.

'జానాక్యాః'! కమలాంజలిపుటీయా' . మనసులో మెరిసింది

పిఠాపురం వచ్చింది మల్లి పక్కనఉన్నన బుట్టను మల్లె మాలతో నింపివేసేను నిర్భీతిగా.

'ఇదేవిటండీ . . '

' నా ప్రాణాన్ని నాకు జాగ్రత్తగా అప్పజెప్పినందుకు ఫలమండీ' 'ఒద్దు' అనడానికి నువ్వెవరవు' అన్నట్లు స్వయంగా బుట్టలో పెట్టేసేను

'చాలా గట్టి శిక్ష సుమండీ' అంది నవ్వుతూ

ఏమిట్రా మీ ఆగడం మితిమీరిపోతోంది అన్నట్లు గంభీరంగ గట్టిగా చూసింది.

మౌనం .... గప్‌చిప్‌గా కూర్చున్నాం ఇద్దరం.

సామర్లకోట . . . నా పెట్టెతో నేను దిగేను. మల్లెలబుట్టతో మల్లి దిగింది. వెనుకనే దిగింది వినతక్ర ధారిణి.

## నిజరూప దర్శనం:—

మామయ్య స్టేషనుకు వచ్చేడు నవ్వుకుంటూ వచ్చి 'ఏమిరా ప్రయాణం సుఖంగా జరిగిందా ?' కుశలప్రశ్నలు వేస్తున్నాడు అమ్మడిని గంభీరంగా ఎవరో సోమయాజులుగారు దింపుకున్నారు పూనుని మమ్మల్ని చూసింది ఆవిడను చూస్తూనే ''మీరూ ఇందులోనే దిగేరా దొడ్డమ్మా'' అన్నాడు మామయ్య ప్రక్కనే ఉన్న నన్ను ఎగాదిగా చూసి,

'ఇతగా డెవరోయ్ ?' అంది

'అరె నా మేనల్లుడు దొడ్డమ్మా ఒకే పెట్టెలో వచ్చి గుర్తుపట్టుకోకుండా కూర్చున్నారా ?' విస్తుపోతూ అడిగేడు

'హారినీ ! నువ్వట్రా రాముడూ! ఎంత రాద్ధాంతం చేసేసేవ్' మరొక్కమారు ముక్కుమీద వేలు వేసేసుకుంది

'ఓరి ఈమేరాపెళ్లికూతురు'మామయ్యచెప్పేడు

'తెలుసుమామయ్యా'ఆనందం పట్టలేకపోయేను

'నచ్చినట్టేనా' గంభీ. న అమ్మమ్మ అడిగింది సోమయాజులుగారు వేచిఉన్నారు జవాబుకోసం

'వారఫలాలు ! ఎలాగూ చదివించేవుకదు అమ్మమ్మా ! ఏ రాశి గురించి ?'

'మిధునరాశిరా' . 'అంతేలే అది కరెక్ట్'

"అమ్మ గడుగ్గాయీ నీ కెవరో లోపించిందన్నావుకదూ ఇదిగో ఇదేలే' మల్లిని చూపుతూ కిలాలున నవ్వింది

'మల్లి' మందస్మితనయనచకోరి అయింది

జట్కాలు ఎక్కేం జంక్షను దగ్గర పెద్దాపురం రోడ్డు పట్టింది మల్లి బండి అగ్రహారానికి దారితీసింది మా బండి సందు తిరుగుతుండగా అటు చూసేను

మల్లెలను ఆఘ్రాణిస్తోంది మల్లి ......


# మలబద్ధము - మూలవ్యాధి


నిత్య మలబద్ధము మూలవ్యాధిని లేక రక్తమూలమును కలుగజేయును. దీనివలన మూలములోపల దానిచుట్టూ ఉండే శిరలు వాచిపోవును నొప్పిగా ఉండుటచే మలవిసర్జనము ఎక్కువ ప్రయాసము కష్టముతో కూడియుండును. మలబద్ధము మరింత ఎక్కువౌతుంది. దాంతో పాటు మూలవ్యాధి ముదిరి భరింపరాని నొప్పితో పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి మూలవ్యాధివల్ల కల్గే తీవ్రమైన బాధ కష్టము నివృత్తి అయితే మల విసర్జనం సునాయాస మౌతుంది. హెడంజా చేసే పనే ఇది ఇది వెంటనే నొప్పిని గురదను నివారించును. విడవకుండా వాడితే మూలము పూర్తిగా ముడుచుకుపోయి శంక కుదిరిపోవును. ప్రశిద్ధి చెందిన జర్మన్ తయారీ మూలవ్యాధి నివారిణి. హెడంజా లో తిమ్మిరెక్కునట్లు చేయగల మందు లేవీలేవు మరియు వస్త్రములను ఖరాబు చేయదు ఉపయోగము అతి సులభము. ప్రతి ప్యాకేజీలోనుఉపయోగ విధానపు సూచనలు ఒక ప్లాస్టిక్ గొట్టంతోసహా సప్లయి చేయబడును మీ మూలవ్యాధి సమస్యకు ఉత్తరము హెడంజా. నేడే హెడంజాను వాడండి. ఇప్పుడు హెడంజా ఇండియాలో తయారౌతూంది. DZ-952



# కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ చాలా మంచిది



క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే నురగ చర్మ రంధ్రాలలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు. ఉత్పత్తి చేసేటప్పుడు ప్రతి ఘట్టంలోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్ము మరింత పరిశుభ్రంగా. రోజంతా ఉత్సాహంగాను వుంచగలదు





## మార్గో సబ్బు

కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.

CMC-14 TE

కేక్ 1కి, టాక్సులు మినహా, చిల్లర ధర 60 న. పై. లు.

దక్షిణఇండియా ఆఫీసు 5/149 బ్రాడ్వే మద్రాసు-1.